చరిత్రను కళ్ళకుదుట నిలిపిన 'ప్రజానాయకుడు ప్రకాశం'

(ఆంధ్రప్రభ విలేఖరి)

బేగంపేట, ఆగస్టు 16: ప్రేక్షకుడు క్కెట్టు కొని నాటకంచూసే రోజులు ప్పుక రావాలనే ప్రగాఢ విశ్వాసంతో టకరంగ అభివృద్ధికోసం నిబద్ధతతో షిచేస్తున్న సాంస్కృతిక సంస్థ 'రసరం వి' ఆధ్వర్యంలో బుధవారంనాడు రవీం భారతిలో 'ప్రజానాయకుడు —ప్రకా ం' అనే నాటకాన్ని ప్రదర్శించింది. నిజా తీ, విస్పార్థ సేవాదృక్పథం, ఆదర్శ వ సమున్నత వ్యక్తిత్వాన్ని నిలువెల్లా ూర్తీభవించుకున్న టంగుటూరి ప్రకాశం ంతులు జీవిత చరిత్రను, నాటి తరం జా ఉద్యమ పోరాట పటిమను, సేవాని తని వేటితరానికి గుర్తుచేసే ఉద్దేశంతో ష్ట్రంలోనేకాక, జాతీయస్థాయిలో సైతం నాటకాన్ని ప్రదర్శించాలవి సంకల్పిం ారు. ఒక ప్రముఖ సమకాలీన రాజకీయ యకుణ్ణి గురించిన నాటకం రాయడం, ందులోనూ జీవితాంతం ప్రత్యర్థులతో ంఘర్షణల్లో కొనసాగించిన ప్రకాశం ంతులు జీనితంపై నాటకం ప్రదర్శించిన రును రవీంద్రభారతి ప్రేక్షకులు ఎంత నో ప్రశంసించారు. ఒక పేదవాడు స్వయంకృషితో ఆత్మీయతే ఆలంబనగా న్నత శిఖరాలకు ఎదగడం ఎలా ధ్యమో ప్రకాశం జీవితం నిరూపిస్తుంది.



ప్రజా నాయకుడు- ప్రకాశం నాటకంలో ప్రకాశం పంతులు పాత్రలో చాట్ల శ్రీరాములు, సూర్యకుమారిగా సురభి శ్యామల, తెన్నేటి విశ్వనాథం పాత్రలో ఆనందమోహన్

తెలుగువాడి ఆత్మస్థైర్యానికి, పట్టుదలకు, ప్రేమించే ఆర్ద్రమైన మనసుకు, విదేశాలలో బారిష్టరు చదువులు చదివినా, తెలుగుతనాన్ని ఇసుమంతైనా మరచిపోని మహావ్యక్తి ప్రకాశం జీవిత చరిత్రను నాటకంగా మలచగలగడం తమకెంతో ఆత్మతృప్తి కలిగిస్తోందని రసరంజని సంస్థ నిర్వాహకులు వ్యాఖ్యానించారు.

సుమారు రెండున్నర గంటల నిడివిగల ఈ నాటక ప్రదర్శనలో 50 మంది కళాకారులు, 15 మంది సాంకేతిక బృందం తమ వంతు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. నాటక ప్రదర్శన కొనసాగుతున్న సమయంలో మధ్యమధ్యలో ప్రకాశం పాత్ర విసిరే వాడియైన సహజత్వపు డైలాగులకు ప్రేక్షకులు హర్షధ్వానాలు చేశారు. వందేమాతరం గీతాన్ని ప్రార్థనాగీతంగా ఆలపించడంతో ఈ ప్రదర్శన ప్రారంభమవుతుంది. ఆంధ్రరాష్ట్ర రాజకీయ చరిత్రలో అతిముఖ్యఘట్టాలను ఆవిష్కరించే ఈ నాటకంలో టంగుటూరి ప్రకాశం పంతులుగా చాట్ల శ్రీరాములు, పిళ్ళారిశెట్టి నారాయణరావు, టి. వి. రాఘవరావుగా బి. నారాయణ, ఆత్మకూరి గోవిందాచార్యులు, స్వామినాథన్‌లుగా ఎం. ఫ్రాన్సిస్, ప్రకాశం తల్లి సుబ్బమ్మగా బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి, ఇమ్మానేని హనుంతరావునాయుడుగా దుగ్గిరాల సోమేశ్వరరావు, ఎన్.జి. రంగాగా పి. నారాయణస్వామి, చిలకమర్తి లక్ష్మినరసింహంగా క్రమధాటి వెంకటేశ్వరశర్మ, కడప కోటిరెడ్డిగా తులసీ బాలకృష్ణ, తెన్నేటి విశ్వనాథంగా బి. ఆనందమోహన్, కామరాజ్ నాడార్‌గా బి. రఘునందన్, వి. వి. గిరిగా గరిమెళ్ళ రామమూర్తి, రాజాజీగా ముట్నూరి కామేశ్వరరావు, టంగుటూరి సూర్యకుమారిగా సురభి శ్యామల, పట్టాభీగా జి. బి. రామకృష్ణశాస్త్రిలు ప్రధాన భూమికలను పోషించారు. ఆచార్య మొదలి నాగభూషణశర్మ రచించి దర్శకత్వం వహించిన ఈ నాటకం గురువారం నాడు కూడా ప్రదర్శితమవుతుంది.